## బంగారు గరుడవాహనంపై విహరించిన లక్ష్మీనర్శింహస్వామి



**వింజమూరు,మే5ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరిపర్వతంపై వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీలక్ష్మీనర్శింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు స్వామివారు బంగారు గరుడవాహనంపై ఊరేగుతూ దర్శనమిచ్చారు. ఉదయాన్నే నిత్యహోమాలు, గరుడ గాయత్రీ, నర్శింహగాయత్రీ, లక్ష్మీగాయత్రీ, గరుడ ఉపవాసాలు , మొక్కులు చెల్లించడం, కొండికాసులు చెల్లించారు. సాయంత్రం వేదపారాయణం , నిత్యహోమాలు , రాత్రికి వీరాంజనేయస్వామి సహస్రనామార్చనను నిర్వహించారు. స్వామివారి శంఖు,చక్రధారియై గజేంద్ర మోక్ష అలంకరణలో దర్శనమిచ్చారు. రాత్రికి శ్రీవారు గరుడ వాహనంపై గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తూ దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా గ్రామంలోని దక్షణపు వీధివారు వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎంఎంఎస్ ఆర్కెస్ట్రావారిచే గొప్ప డ్యాన్స్ ప్రోగ్రామ్‌నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి , ఉభయకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## కళుగోళ శాంభవి ఆలయంలో లక్ష మల్లెల పూజ



**కావలి, మే 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి ఆలయంలో శుక్రవారం లక్ష మల్లెల పూజ ఎంతో వైభవంగా జరిగింది. 108 మంది ముత్తయిదువులచే వేద పండితులు మంత్రోచ్ఛారణలతో లక్ష మల్లెల పూలార్చన చేయించారు. అమ్మవారికి కనుల విందుగా పూలంగి సేవ జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, వంశపారంపర్య తియ్యబండి అర్చకులు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ఆచారపుకర్తలు కాటా వెంకారెడ్డి, తదితరులు పాల్గొని భక్తులకు సౌకర్యాలు కల్పించారు. మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి కళుగోళ శాంభవి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా రుత్వికుల పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, కలిశారాధన, ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకం, యంత్ర ప్రతిష్ట, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తల జయజయ ధ్వనుల మధ్య స్వామివారి నూతన విగ్రహాన్ని ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తుల సహకారంతో భారీస్థాయిలో అన్నదానం నిర్వహించారు.

## స్పందన పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎల్‌డివో



**బిట్రగుంట, మే 5 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం సచివాలయంలో ప్రతి రోజు మధ్యాహ్నం నిర్వహించే స్పందన కార్యక్రమం సక్రమంగా నిర్వర్తించడం లేదని కావలి డివిజన్ అభివృద్ధి అధికారిణి ఎస్.కనకదుర్గా భవానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగులవరం సచివాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయంలో ప్రతి రోజు 3 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం సక్రమంగా జరగడం లేదని గుర్తించారు. సిబ్బంది సమయపాలన, డ్రస్ కోడ్ లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సచివాలయ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్, ఎఎన్‌యంలు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సర్వే ప్రగతిని కూడా ఆమె సమీక్షించారు. గ్రామంలో నాడు-నేడు నిర్మాణ పనులు,పక్కా గృహాల నిర్మాణాల పురోగతిని కూడా ఆమె పరిశీలించారు. ఆమె వెంట సచివాలయానికి చెందిన వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న తమలపాకు తోటలను పరిశీలించిన వ్యవసాయశాఖ కమిషనర్

**కందుకూరు,మే5,ప్రభాతవార్త** మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న తమలపాకు తోటలను వ్యవసాయశాఖ కమిషనర్ చేవూరి హరికిరణ్ శు క్రవారం సాయంత్రం పరిశీలించారు.దాదాపు 15ఎకరాలలో తమలపాకు తోటలు దెబ్బతిన్నట్లు ఆయన గుర్తించారు.మిరప పంటను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయనవెంట వ్యవసాఖశాఖ ఏడి.ఎం.శేషగిరి, ఉద్యానశాఖఅధికారి, బ్రహ్మసాయి,వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కూర్మజయంతి వేడుకలు



**నెల్లూరు,మే5,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం కూర్మజయంతి సందర్భంగా ఉదయం 9గంటలకు శ్రీ కూర్మావతార విగ్రహము వద్ద విశేష పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి కార్యనిర్వహణాధికారి, వి.గిరికృష్ణ ధర్మకర్తల మండలి సభ్యులుగా పాల్గొ న్నారు.

## జిల్లాలో కాల్ సెంటర్స్ ఏర్పాటు

**నెల్లూరు అర్బన్,మే5,ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడిన కారణంగా రాగల మూడు రోజులలో అనగా 6,7,8 తేదీలలో ఉరుములతో కూడాన వర్షాలు,రాష్ట్రమంతా ఉండవచ్చునని తెలియజేస్తూ అకాల వర్షాలకు వ్యవసాయ పంటలు,ఉద్యాన పంటలు రైతులు పంటలకు నష్టం కలిగిన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ తెలియజేయవలసిందిగా ఆదేశించారు.కావున వ్యవసాయ పంటల రైతులు పంటలకు నష్టం కలిగిన కాల్ సెంటర్ ఏర్పాటుచేసిన నెంబర్లకు సమాచారం తెలియజేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.వ వ్యవసాయపంటలు 9491000129,ఉద్యానపంటల-8686434629,జిల్లా కేంద్రంలో ని 1077 నెంబర్లకు కాల్ చేసి వివరాలు తెలియజేయాలనిపేర్కొన్నారు.

## రీసర్వేతో పక్కాగా భూ హక్కు



**చేజర్ల,మే5ప్రభాతవార్త:** రైతులకు సంబంధించిన పొలాల హద్దులు , యజమాని పేరు లాంటివి రీసర్వే చేయడం ద్వారా పక్కాగా అమలవుతాయని డిప్యూటీ కలెక్టర్ ఎ.మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం మాముడూరులో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో ఏళ్ళక్రితం జరిగిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తిచేసి తిరిగి అవసరమైన రైతులకు వారి హక్కులను కల్పించేందుకు ఈకార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పొలాలకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్యం మార్పులు తదితర వివరాలను రీసర్వే ద్వారా పక్కాగా నమోదు చేయవచ్చని మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సిబ్బంది కూడా ముందుగా రైతులకు సమాచారం అందించి పొలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అందుబాటులో ఉండేలా తెలియజేయాలన్నారు . కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలన్నారు.






## నేడు టెన్త్ పరీక్షా ఫలితాలు విడుదల

**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య** గత కొద్ది రోజులుగా వస్తున్న 10 పరీక్షా ఫలితాల విడుదల గందరగోళంపై రాష్ట్ర విద్యాశాఖ అధికారికారులు ఎట్టకేలకు స్పష్టతను ఇచ్చారు. శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా 10 పరీక్షా ఫలితాలను అధికారికంగా విడుదల చేయనున్నామని ప్రకటనను శుక్రవారం విడుదల చేశారు.గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈరోజే 10 ఫలితాలు విడుదల అంటూ అసత్య పోస్టులు రావటం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ పోస్టులను చూసే విద్యార్థుల తల్లిదండ్రులు ఏది నిజమో, ఏది అబద్ధమె తెలియక గందరగోళ పరిస్థితికి గురైయ్యారన్నారు. దీనిని నివారించేదుకు తాము తమ శాఖ తరపున అధికారిక ప్రకటనను విడుదల చేయటం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

# 2024 ఎన్నికల్లో 175స్థానాలు కైవసం: మంత్రి కాకాణి



**ముత్తుకూరు, మే5,ప్రభాతవార్త** 202లో జరిగేఎన్నికల్లో వైసీపీ 175నియోజకవర్గాలకు 175సీట్లు కైవసం చేసుకోవడం జరుగుతుందని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో సిఎస్‌ఆర్ నిధులు దా ్వరా జెట్టి నిర్మాణం మత్స్యకారుల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క నిర్వచనం ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

సచివాలయ వ్యవస్థ తీసుకురావడం పట్ల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ పంచాయతీలో కోటి 75లక్షల డ్రైనేజీలు ఏడం జరిగిందన్నారు.తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక 2రికి మత్స్యకారేతర ప్యాకేజీని పంపించడం జరిగిందన్నారు.

ముందుగా సర్పంచ్ వజ్రావతి, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు,మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్లు శివప్రసాద్, ఎంపీపీ గుండవరం సుగుణ,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య,ఉపసర్పంచ్ బ్రహ్మానందం,నాయకులు రాగాల కోదండయ్య,మండల ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి కోటారెడ్డి,మామిడాల శ్రీనివాసులు,పెద్దపాలెం సుబ్బులు,పసుపులేటి గోవిందయ్య,రాగాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా పథకం కింద ఆర్థిక సహాయం



**నెల్లూరు అర్బన్,మే5,ప్రభాతవార్త** నిరుపేదల కళ్ళలో సంతోషం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ శ్రీమతి ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ కళా ్యణమస్తు,వైఎస్ఆర్ షాదీ తోఫా ఆర్థిక సాయం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించగా, నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్‌గా జడ్పీచైర్పర్స న్ ఆనం అరుణమ్మ,జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్‌డీఏ పిడి సాంబశివరెడ్డి,బిసివెల్ఫేర్ అధికారి వెంకటయ్య,పథకం లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని పేదరికం తొలగిపోవాలంటే చదువు ఒక్కటే మార్గమని గట్టిగా నమ్మే ముఖ్యమంత్రి,ఆ దిశగా వివిధ పథకాల అమలులో చదువుని అర్హతగా నిర్ణయించారన్నారు. ఆడపిల్ల పెళ్లికి తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైయస్ఆర్ షాదీ తోఫా పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వారికే కాకుండా దివ్యాంగులు,భవన నిర్మాణ కార్మికులకు ఈ పథకం వర్తింపచేయడం ఎంతో సంతోషమన్నారు.ఈ పథకాల ద్వారా జిల్లాలోని 361మంది లబ్ధిదారులకు రూ.2.91కోట్ల రూపాయల నమూనా చెక్కును అందజేశారు.

# సమస్యలపై ఎంపీ ఆదాలతో కలిసి పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మే5,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ల స్థానిక సమస్యల పరిష్కారానికి నెల్లరు లోక్‌సభ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం పర్యటించారు.

స్థానిక 18వ డివిజన్ రాజీవ్ గాంధీ కాలనీ,సర్వేపల్లి కాలువ సమీప ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు.వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనులు అత్యంత పారదర్శకంగా,త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆశోక్,నగరపాలక సంస్థవివిధ విభాగాల అధికారులు,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,మే5,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనులు పర్యవేక్షణలో భాగంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం స్థానిక 12వ డివిజన్ సౌత్‌రాజుపాలెం పనులను పరిశీలించారు. అనంతరం మేయర్ 12జ2 సచివాలయ పరిధిలోని హరిజనవాడ పరిసర ప్రాంతాల్లోని వీధులలో తిరిగారు. మేయర్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా వీధులు,రోడ్లు,కూడళ్లలో చెత్త వ్యర్థాలు ఎక్కడా కూడా కనిపించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మే యర్ ప్రత్యేకంగా మాటా ్లడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చెత్తవ్యర్థాలు కనిపించిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మేయర్ సూచించారు.డివిజన్ పరిధిలో పారిశుధ్య, తాగునీరు, వీధిదీపాలు, కుక్కలు,పందుల సంచారం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఎటువంటి సమస్యలు న్నా తమ దృష్టికి తెస్తే వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనలో వైభవంగా నృసింహుని రధోత్సవం





**పెంచలకోన(రాపూరు),మే05ప్రబాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామి వారికి రధోత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగా సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను రధంపై వుంచి పూజలు నిర్వహించారు. తదుపరి భక్తుల గోవిందనామస్మరణల మద్య స్వామి వారి రధాన్ని భక్తులు తాళ్లతో లాగి కోనలోని మాఢవీధులలో రధోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్,ఇఓలు చెన్ను తిరిపాల్ రెడ్డి, కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు సీతా రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మదుస్వామి, తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు వున్నారు. స్వామి వారి రధోత్సవం సందర్బంగా తోపులాటలు జరగకుండా రాపూరు సిఐ,ఎస్ఐలు కోటేశ్వర రావు, కాంతి కుమార్‌లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి వారి రధోత్సవం



సందర్బంగా ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకులు, మాజీ జిల్లా సేంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి,సంపూర్ణమ్మ దంపతులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

**వైభవంగా గజవాహనోత్సవం**

స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారికి గజవాహనోత్సవం వైభవంగా నిర్వహించారు.

**వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీ నారసింహుని తిరు కళ్యాణ మహోత్సవం**

శ్రీ పెనుశిల లక్ష్మీనారసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా నాలగవ రోజైన శుక్రవారం స్వామి వారి తిరు కళ్యాణం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామివారికి పూలాంగి సేవ, అమ్మవారికి,అంజనేయస్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం స్వామి,అమ్మవార్లఉత్సవ మూర్తులను తిరుచ్చిపై వుంచి ఉత్సవంగా ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు,ఇఓ కోవూరు జనార్ధన్ రెడ్డిలు స్వామి వారి ముత్యాల తలంబ్రాలను తీసుకోని స్వామి వారి కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు,దేవస్థానం వేదపండితులు,అర్చక స్వాములు వేదమంత్రాలమద్య స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ విశిష్టతను గుంటూరుకు చెందిన వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లు భక్తులకు అర్ధమయ్యే రీతిలో తెలియ చెప్పారు. స్వామి వారి కళ్యాణంసందర్బంగా పలువరు సామూహిక వివాహాలను స్వామి వారి కళ్యాణ మండపంలో చేసుకున్నారు. స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి అమ్మవార్లతిరుకళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్,ఇఓలు చెన్ను తిరిపాల్ రెడ్డి, కోవూరు జనార్ధన్ రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు సీతా రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మదుస్వామి, తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు వున్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్బంగా తోపులాటలు జరగకుండా రాపూరు సిఐ,ఎస్ఐలు కోటేశ్వర రావు, కాంతి కుమార్‌లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## సరస్వతి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**బిట్రగుంట, మే 5 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.ప్రసాదరావు తెలిపారు. ఈ పాఠశాలకు విగ్రహాన్ని ఇచ్చేందుకు ముందుకొచ్చిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పరాంకుశం శ్రీనివాసాచార్యులు, వేదగిరి కృష్ణ కిషోర్, ఉపాధ్యాయరాలు డేగా విజత, సిఆర్పి రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ పొడమేకల మాల్యాద్రి, వైసిపి నేత రావి శీనయ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శెబాష్ వాలంటీర్



**బిట్రగుంట, మే 5 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలుకు చెందిన మెరుగు ఆనందకుమార్ పక్షవాత వ్యాధితో బాధపడుతూ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోనమామిడి గ్రామంలో బంధువుల ఇంట్లో చికిత్స పొందుతున్న అతనికి బోగోలు గ్రామానికి చెందిన వాలంటీర్ గంగాని మదన్ శుక్రవారం వెళ్లి పింఛను మొత్తాన్ని అందజేసి అందరి ప్రశంసలు పొందారు. ఇన్చార్జ్ ఎంపిడివో సి.హెచ్.శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి ప్రోత్సాహంతో లబ్దిదారునికి పింఛను అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వాలంటీర్ తెలిపారు. సకాలంలో తనకు అందించిన పింఛను మొత్తం వైద్య ఖర్చులకు ఎంతగానో దోహదపడిందని లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## నాడు-నేడు పనులు వేగవంతం కావాలి



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలని ఏపీఎస్‌డబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్‌కుమార్ అన్నారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఈవో రహీమ్‌తో నాడు-నేడు పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాడు-నేడు పథకం కింద 18342 పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందన్నారు. అందులో 8205 పాఠశాలల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మొత్తం ఈ పనులకు సంబంధించి465 కోట్లు మజూరు కాగా.. ఇప్పటివరకు 127 కోట్లు ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో జరుగుతున్న పనుల్లో మరుగుదొడ్లకు సంబంధించి పనులు స్లాబ్ వేసే దశలో ఉన్న సమయంలో అటువంటి పనులకు సంబంధించి సంబంధిత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు వారి లాగిన్‌లో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నమోదు చేస్తేనే తదుపరి ఈ పనికి సంబంధించి టైల్స , ఇతర విద్యుత్‌కు సంబంధించిన వస్తువులు విడుదల కావడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలు ప్రతిరోజు పనులకు సంబంధించిన నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఈ ఎన్ మహేంద్ర, ఎస్‌ఎస్‌ఏ ఏఈ ప్రవీణ్, సీఆర్‌పీలు ఉన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పను ల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్ప నిసరిగా ఉండాలని ఏపీఎస్‌డబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్‌కుమార్ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను శుక్ర వారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా జూన్ 10లోగా నిర్మాణ పనులు మొ త్తం పూర్తయ్యేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో నిర్ల క్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ పరిశీలనలో వారి వెంట ఏఈలు మహేంద్ర, ప్రవీణ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకాలు



నెల్లూరు అర్బన్,మే5,ప్రభాతవార్త నెల్లూరు జిల్లా నూతన జిల్లా పరిషత్ భవనంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.చిరంజీవి చేతుల మీదుగా ఒకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా ప్రజాపరిషత్ నందు అందజేయడం జరిగింది.

## ఘనంగా బుద్ధపూర్ణిమ



**బుచ్చి మే 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సామాజిక సమరసత వేదిక ఆద్వర్యంలో బుద్ధపూర్ణిమ కార్యక్రమంలో శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి నగర అద్యక్షులు తిప్పావర్జుల నరసింహామూర్తి మాటాడుతు నేడు ప్రపంచశాంతికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న పనిని వెయ్యి సంవత్సరాల క్రితమే గౌతమ్ బుద్ధుడు శాంతికై తపించాడని అన్నారు. బౌద్ధ మతంప్రపంచం నలుమూలల చైనా ,జపాన్, థాయిలాం డ్, ఇండోనేషియా, శ్రీలంక, బర్మా, తదితర దేశాలలో విస్తరించి ఉన్నదని చెప్పారు. నేటి బీహార్‌లోని గయలో బోధి వృక్షము క్రింద గౌతమ బుద్ధుడు మోక్షం పొంది శాంతికై తపించాడని చెప్పారు. నేడు ఆప్రదేశం భక్తులను విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో నేలనూతల శ్రీధర్,హరి తదితరులు పాల్గొన్నారు .

## ప్లాస్టిక్ కవర్లపై బుచ్చి మున్సిఫల్ కమీషనర్ యుద్ధం



బుచి ్చ రెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ కవర్లపై కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి యుద్ధం ప్రకటించారు. గురువారం ఆయన ఆదేశాను సారం బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘం సిబ్బంది ఊరు మొత్తం జల్లెడి పట్టారు. పండ్ల బండ్లపైన, చేపల దుకాణాలలో, హోటల్స్, దుకాణాలు అన్నింటిలో తనీఖీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లు నిలిపివేసి ప్రత్నామ్నయంగా గుడ్డ సంచులు వాడాలని వారు కోరారు. ప్లాస్టిక్ కవర్లు దుకాణాలలో ఉంటే ఫైన్లు తప్పవని హెచ్చరించారు.

## ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

**వింజమూరు, మే5ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద పెద్ద శబ్ధాలతో కూడిన ఉరుములతోవర్షం కురిసింది. దీ ంతో ఉద్యానవన పంటలు దెబ్బతినే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందారు. జోరుగా కురిసిన వర్షంతో చల్లటి వాతావరణం ఏర్పడింది.

## నేటి నుంచి జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు

**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం చర్చి రోడ్డు ప్రాంతంలో ఈ నెల 6,7 తేదీల్లో జిల్లా స్థాయిలో యూ. శ్యామ్ బాబు మెమోరియల్ చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 15వేలు, ద్వితీయ బహుమతి రూ. 10వేలు,తృతీ యబహుమతి 7 వేలు,నాల్గవ బహుమతి 5 వేలు, ఐదవ బహుమతి 3వేలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబ రిచిన క్రీడాకారులకు బెస్ట్ అఫెన్స్, బెస్ట్ డిఫెన్స్, బెస్ట్ ఆల్‌రౌండర్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, విజయవాడ
గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.
ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: M/s శాంతి కలాశ్ జ్యూయలర్స్, ప్రొప్రయిటర్: శంకర్‌లాల్ జైన్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524001. హామీదారు/సహ-ఋణగ్రహీత: (1). శ్రీ శాంతిలాల్ సేమ్మల్ జి, తండ్రి: సేమ్మల్‌జి, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524001, (2). శ్రీమతి సంత్రిభాయి, భర్త: శాంతిలాల్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524001, (3). శ్రీ కమలేష్ కుమార్, తండ్రి: శాంతిలాల్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524001
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ M/s శాంతి కలాశ్ జ్యూయలర్స్ వారిని బకాయి రూ.31,41,70,675.72 (అక్షరాల ముప్పై ఒక్క కోట్ల నలభై ఒక్క లక్షల డబ్భై వేల ఆరు వందల డబ్భై ఐదు రూపాయలు మరియు డబ్భై రెండు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ అధీకృత అధికారి 03.09.2018 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి తేది. 21.12.2018 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 22.12.2018 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి రూ.60,59,05,773.99 పై॥ (అక్షరాల అరవై కోట్ల యాభై తొమ్మిది లక్షల ఐదు వేల ఏడు వందల డబ్భై మూడు రూపాయలు మరియు తొంభై తొమ్మిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 29.04.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, విజయవాడ
గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.
ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: M/s శాంతిలాల్ అండ్ సన్స్ జ్యూయలర్స్, ప్రొప్రయిటర్: శాంతిలాల్ సేమ్మల్ జి 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524001. హామీదారు/సహ-ఋణగ్రహీత: (1). శ్రీ సంత్రిభాయి భర్త: శాంతిలాల్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524001, (2). శ్రీ కమలేష్ కుమార్, తండ్రి: శాంతిలాల్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524001, (3). శ్రీ శంకర్‌లాల్ శాంతిలాల్ జి, తండ్రి: శాంతిలాల్, 23/973, జ్యూయల్ జంక్షన్, ఆచారి వీధి, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524001.
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ M/s శాంతిలాల్ అండ్ సన్స్ జ్యూయలర్స్ వారిని బకాయి రూ.28,32,59,406.67 (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల ముప్పై రెండు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఆరు రూపాయలు మరియు అరవై ఏడు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ అధీకృత అధికారి 31.08.2018 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి తేది. 21.12.2018 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 22.12.2018 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి రూ.52,82,75,008.73 పై॥ (అక్షరాల యాభై రెండు కోట్ల ఎనభై రెండు లక్షల డబ్భై ఐదు వేల ఎనిమిది రూపాయలు మరియు డబ్భై మూడు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 29.04.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కోవూరు, మే 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో ఇచ్చిన లక్ష్యాలు పూర్తికావాలని ఈవోపీఆర్డీ కల్పన తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 83 లక్షల మేర పన్నుల వసూళ్లు ప్రజల నుంచి రావాల్సి ఉందన్నారు. వీటిపై సంబంధిత గ్రామ పంచాయతీల బిల్ కలెక్టర్లు ప్రత్యేకమైన దృష్టి సారించి నూరుశాతం పన్నుల వసూళ్లే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపకుండా పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధికి సహకరించి సకాలంలో పన్నుల వసూళ్లకు సహకరించాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల బిల్ కలెక్టర్లు ఉన్నారు.

## రాచూరు గగన్‌దీప్‌ని దీవించిన చైరపర్సన్,నేతలు



**బుచ్చి మే 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ కుమారుడు రాచూరు .గగన్‌దీప్ పంచికట్టు కార్యక్రమానికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,మురళీ దంపతులు, పెన్నాడెలా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, పలువురు నేతలు హాజరైయ్యారు. గగన్‌దీప్‌ని అక్షింతలు వేసి దీవించారు. అట్టహాసంగా జరిగిన ఈకా ర్యక్ర మానికి మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీ ష్‌రె డ్డి, కౌన్సిలర్లు మోర్ల జయంతి, కంఠా అనంత మ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్ ,కె.యా నాదిరెడ్డి, కో అప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్ , కౌన్సిలర్ రహమత్‌భాషా, మైనార్టీనాయకులు పఠాన్ మహబూ భాషా, కోడూరు మదుసూదన్‌రెడ్డి, వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, టిడిపి నాయకులు దుగ్గిశెట్టి హరినాద్ తదితరులు హాజరైయ్యారు.

## ఉపాదిహామీ పనులను పరిశీలించిన సర్పంచ్



**వింజమూరు, మే5ప్రభాతవార్త:** మండలంలోని నందిగుంట గ్రామంలో జరుగుతున్న ఉపాదిహామీ పనులను గ్రామ సర్పంచ్ చిలకల ఖాజారెడ్డి శుక్రవారం పరిశీలించారు. గ్రామసమీపంలో జరుగుతున్న పనులను పరిశీలించి నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న పనుల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా కూలీలు పనులు చేయాలని సూచించారు . ఉపాదిహామీ సిబ్బంది కూలీలకు సరైన వేతనం అందేలా చూడాలన్నారు. సీనియర్ మేట్ ప్రేమ్‌దాస్, కూలీలు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిక్షణను పర్యవేక్షించిన గుంటూరు గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్



**కావలి రూరల్, మే 5 ప్రభాతవార్త** కావలి ముసునూరు టోల్‌ప్లాజా పక్కన వున్న ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో 600 ఎన్‌సిసి క్యాడెట్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ముందుగా ఎన్‌సిసి క్యాడెట్స్‌చే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. అనంతరం శిక్షణ శిబిరంలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమ వివరాలు, శిక్షణా కార్యక్రమాలు గురించి ఎన్‌సిసి క్యాడెట్స్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమాన్ని సమగ్రంగా పరిశీలించారు. క్యాడెట్స్ నివాస ప్రాంతాలను, భోజనశాలను, ఫైరింగ్ రేంజ్‌ను, పరిశుభ్రత అంశాలను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంప్ కమాం డెంట్ లెఫ్టెంట్ కల్నల్ సునీల్‌కుమార్, సుబేదార్ మేజర్ రాజేష్‌కుమార్, ఎన్‌సిసి అధికారులు బాలబ్రహ్మాచారి, వెంకటేశ్వర్లు, సౌజన్య, పెంచల పుల్లయ్య, హరీష్‌రెడ్డి, జయరాం, శ్రీపతి ప్రసాద్, శ్యాంకుమార్, జావిద్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## చెంచుగానిపాలెంలో నూరు శాతం మ్యాపింగ్ పూర్తి

**కావలి రూరల్, మే 5 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం గ్రామ పంచాయతీ పరిధిలోని 133వ బూత్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోసిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో తన బూత్ పరిధిలోని 174 గృహాలకు గాను 576 ఓట్లను పరిశీలించి నూరు శాతం మ్యాపింగ్ చేయడం జరిగింది. అదే విధంగా 134వ బూత్ టిడిపి ఇన్‌చార్జ్ బండ్ల రాఘవులు ఆధ్వర్యంలో 150 గృహాలకు గాను 564 ఓటర్లను పరిశీలించి నూరు శాతం మ్యాపింగ్ చేశారు. ఈ మ్యాపింగ్ యూనిట్ ఇన్‌చార్జ్ నాశిన జ్వాలారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా పరిశీలన పూర్తి చేసిన సందర్భంగా బూత్ ఇన్‌చార్జులు పోసిన శ్రీనివాసులు, బండ్ల రాఘవులను కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అభినందించారు.

## మద్యపాన నిషేదంతోనే స్త్రీకి,కుటుంబానికి,దేశానికి రక్షణకవచం



**నెల్లూరుటౌన్, మే5, ప్రభాతవార్త:** స్త్రీకి రక్షణలేని స్వాతంత్ర్యం ముమ్మాటికి స్వాతంత్రం కాదని గాంధి కలలుకన్న నిజమైన స్వాతంత్రం ఎపుడు వస్తుందని గాంధి సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహకులు ఆరాన్‌గాంధి నాగరాజన్ ప్రశ్నించారు. నెల్లూరులోని గాంధిబొమ్మ సమీపంలోవున్న మున్సిపల్ బస్టాప్‌వద్ద శుక్రవారం దండు యాత్ర టు లో భాగంగ సత్యాగ్రహం రిలే నిరాహారదీక్షలను ఆయన చేపట్టారు. ఈదీక్షలు ఈనెల 11వతేదీవరకు కొనసాగుతాయన్నారు. మంచివోటు మనం వేద్దాం అది మంచివ్యక్తికే వేద్దామని పిలుపునిచ్చారు. మద్యపానం మ త్తుపదార్థాలు సంపూర్ణంగ నిషేదం పెట్టినపుడే ప్రజలు సుభిక్షంగ ఉంటారని పేర్కొన్నారు. స్త్రీలు బానిసత్వంనుంచి బైటకురావాలంటే మద్యపాన నిషేదం వక్కటేమార్గమని స్పష్టంచేశారు. ప్రభుత్వాలు మద్యపాన నిషేదం తొల గించకపోతే ఆభాద్యత ప్రజలే తీసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యాహ్నంవరకు విపరీతమైన ఎండ, సాయంత్రం వర్షం కురిసినప్పటికి గాందిరాజన్ దీక్షచోటునుంచి కదలకపోవడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజాసంక్షేమంకోసం మద్యం మత్తుపదార్థాలను నిషేదించాలని డిమాండ్‌చేస్తూ ఈరిలే నిరాహారదీక్షలు ప్రారంబించినట్లు ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకోవడం దుర్మార్గం



**నెల్లూరు అర్బన్, మే5, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా ఆమోదించిన అభివృద్ధి పనులను రద్దు చేయాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నించడం దుర్మార్గమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వర్గానికి చెందిన పదిమంది కార్పొరేటర్లు పలువురు ముఖ్యనేతలు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఈ మేరకు వారు జేసిని కలిసి నెల్లూరు నరగంలోని వివిధ డివిజన్లో అభివృద్ధికి కొంతమంది కావాలని తగులుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయనన్యాయం చేసా ్తమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు



**కలువాయి మే 5 ప్రభాతవార్త** కలువాయిలోని యాదవ్ వీధిలో ఉండే శ్రీ అంకమ్మ అమ్మవారి సన్నిధానం నందు శుక్రవారం ప్రత్యేక పూజలు ఆప్రాంత ప్రజలు నిర్వహించారు. ప్రతి ఏడాది వరికోతలు సజావుగా ముగిసిన తరువాత సాంప్రదాయ బద్ధంగాఅందరు కలిసి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకొని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించండం పరిపాటి ఈ సందర్భంగా అంకమ్మ రచ్చపైన వుండే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. మద్యహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాని న్ని నిర్వహించగా గ్రామంలోని భక్తులు ఈకార్యక్ర మంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు సీ ్వకరించారు.

## మే నెలలో ఉరుములతో ఆకాల వర్షం



సంగం మే 5 ప్రభాతవార్త మండలంలో ,సంగంలో శుక్రవారం మే నెలలో అకాల వర్షం కురిసింది. మధ్యాహ్నం నుండి వాతావరణంలో మార్పు వచ్చింది. ఆకాశం మేఘామృతమైంది. ఉరుములు మెరుములతో కూడిన వర్షం కురిసింది. చాలా సంవత్సరాల తరువాత మే నెలలో వర్షం కురువడం ఇదే. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బంగాళాఖాతంలో తుపాన్ ప్రభావం వల్ల ఈవర్షం కురిసిందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి వాతావరణం చల్లబడ డంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

## మద్యం వద్దు,ఉద్యోగం ముద్దు, సైకో పోవాలి సైకిల్ రావాలి




**కావలి, మే 5 ప్రభాతవార్త** మద్యం వద్దు, ఉద్యోగం ముద్దు, సైకో పోవాలి, సైకిల్ రావాలి అన్న నినాదాలతో తెలుగు యువత, టిఎ న్‌ఎస్‌ఎఫ్ నేతలు హోరెత్తించారు. కావలి పట్ట ణ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన నినాదాల ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్య దర్శి జ్యోతిబాబురావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పూడిపర్తి మురళీ కృష్ణ, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దార్ల శివకుమార్, కావలి మండల తెలుగుయువత అధ్యక్షులు తాతా హరిబాబు, ప్రధాన కార్యదర్శి పులి రమేష్‌యాదవ్, బి.శివ, అంబటి కిషోర్, నాయుడు పరిశుద్ధరావు, నాసిన ప్రసాద్, శ్రీకాంత్, వినోద్, కోవూరు వెంకట నారాయణ, ఇనగంటి అనిల్‌కుమార్, పసుపులేటి పద్మ, దాసరి మహేంద్ర, కత్తి అజయ్, ఉప్పాల శ్రీనివాసులు, బి.వేణు, మోడేగుంట శ్రీనివాసులు, మారుపూడి గోపి, చెరుకూరు కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సూచనలతో ఈ నిరసన నినాదాల ప్రదర్శన చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందన్నారు. దేశానికి భవిష్యత్ అయిన యువతకు ఉద్యోగవకాశాలు కల్పించకుండా జగన్‌రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారన్నారు. 35 శాతం వున్న నిరుద్యోగుల సంఖ్య నేడు వైసిపి ప్రభుత్వంలో 73 శాతానికి పెరిగిందని దుయ్యబట్టారు. సైకో జగన్‌రెడ్డి పాలనలో పెట్టుబడులు శూన్యమై యువతకు శాపంగా మారిందన్నారు. మాదకద్రవ్యాలకు యువత బానిసైందన్నారు. ఈ పాలనలో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయేందుకు పోటీలు పడుతున్నాయన్నారు. కష్టపడి డిగ్రీలు చదివినా ఉద్యోగాలు రాని దుస్థితి ఈ సైకో పాలనలో ఏర్పడిందన్నారు. ప్రతి రోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటుతుందన్నారు. పిల్లలు డ్రగ్స్‌కు బానిసలవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారన్నారు. గంజాయి తరలించే వారిపై మొక్కుబడిగా 1775 కేసులు మాత్రమే పెట్టారన్నారు. గంజాయి మాఫియాకు వైసిపి అండగా వుందన్నారు. దేశానికి ఆహారాన్ని అందించే అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్‌గా మా రిందని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ఉద్యోగ, ఉపాధి కల్పన, పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలిపిన ఘనత నారా చంద్రబాబునాయుడుకు దక్కిందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఈ రాష్ట్రంలోని యువత అభివృద్ధి కావాలంటే జగన్‌రెడ్డిని గద్దె దింపి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు.

## దంచికొట్టిన వాన

**మనుబోలు, మే5, ప్రభాతవార్త:** మండలంలో శుక్రవారం మద్యాహ్నం అకాలవర్షం కురిసింది. ఉన్నపళంగ ఆకాశంలో మబ్బులు కమ్మి ఉరుములు మెరుపులతో వర్షం దంచికొట్టింది. మేనెల మండే ఎండలలో అకాస్మాత్తుగ వర్షం కురియడం విషేశం. ఈవర్షంతో పాదు గుంటల్లో అక్కడక్కడా వర్షపునీరు నిలిచాయి, మేనెలలో వర్షం పడడంతో వాతావరణం చల్లబడింది.

## కనులవిందుగా పౌర్ణమి గరుడ సేవ



**బిట్రగుంట, మే 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైశాఖ మాసపౌర్ణమి గరుడ సేవ శుక్రవారం అత్యంత కనుల విందుగా జరిగింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా ఈ దేవస్థానంలో కూడా ప్రతి మాసం పౌర్ణమి రోజున గరుడ సేవ నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ గరుడ సేవకు ఉభయ కర్తలతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, కార్యనిర్వాహణాధికారి ఎ.రాధాకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ప్రథమసెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక వివేకానంద కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బిఎస్సీ విభాగంలో వి.సుహారిక 9.98శాతం , శ్రీ కావ్య9.63శాతం, టి.దేవి ప్రియ 9.60శాతం మార్కులుసాధించారు. బికాం విభాగంలో ఏ.భిమబింధు 9.15, సిహెచ్.తేజశ్విని 8.8, పి.దీపిక 8.8శాతం సాధించారు. అలాగే బిసిఏ విభాగంలో వి.సుచరిత 9.70, ఎస్.భావన9.39, ఎన్.వైష్టవి 9.25శాతం మార్కులు సాదించారు. ఈ సందర్బంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో శుక్రవారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్‌రాధాకృష్ణ, డీన్. శ్రీకర్‌లు ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. తమ విద్యార్థులు అన్నీ విభాగాల్లో ఉత్తమ మారు ్కలు సాధించటం గర్వకా రణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్, సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం ఉద్యోగులకు తక్షణం జీతాలు మంజూరుచేయాలి



**నెల్లూరు,మే5 ప్రభాతవార్త-విద్య** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులకు గత కొద్ది నెలలుగా పెండింగ్‌లోఉన్న జీతాలను తక్షణం విడుదల చేయ్యాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ డిమాండ్‌చేశారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఆపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో సుమారు 298మంది ఉద్యోగులు, ఔట్‌సోర్సి ంగ్ క్రింద మరో 120మంది విదులు నిర్వహిస్తు న్నారన్నారు. అయితే గత మూడు నెలలుగా వారికి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జీతాలు అడిగేందుకు అధికారుల వద్దకు వెలితే కాంట్రాక్టు ముగిసిపోయిందని, నూతన కా ంట్రాక్టు తీసుకువస్తేనే జీతాలు వస్తాయని సమాదానం వస్తుందన్నారు. కాంట్రాకు రెన్యూవల్ చేసేందుకు అన్నీ డాకుమెంట్స్ ఇవ్వక పోవటంతో మే నెలలో కూడా జీతాలు వస్తాయో రావో తెలియని అయోమప పరిస్థితుల్లో ఉద్యోగులు ఉన్నారన్నారు. రాష్ట్రం మొత్తం మీద 5000 మందికి వరకు ఉద్యోగులు ఈ పదకంలో విధులు నిర్వహిస్తున్నారని, అయితీ నెలకు వీరికి రూ.6కోట్ల మేర జీతాలుచెల్లించాల్సి ఉందన్నారు. రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, దాదాపు 12కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం వద్ద నగదు లేక జీతాలు ఇవ్వలేదా లేక వీరి జీతాల నగదును మరో కోణంలో మల్లించారా అనే అనుమానాలు లేవనెత్తుతున్నాయన్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ ఉద్యోగులకు సకాలంలో జీతాలుఅందక నానా ఇబ్బందులు పడుతున్నారని, వీరి జాబితాలో ఔట్‌సోరి ్సంగ్ ఉద్యోగులు కూడా చేర్చారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పాలన చేతకాక పోవటంతోనే ఇలాంటి పరిస్థితి రా ష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. జీతాల సమస్యలను తక్షణం పరి ష్కరించేందుకు ప్రాజెక్టుడైరెక్టర్, జిల్లా కలెక్టర్స్‌ను కలువనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ప్రశాంత్‌గౌడ్, రమేష్, వంశీ, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకాలమ్మతల్లి వార్షికోత్సవం



**అనంతసాగరం,మే5ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం గౌరవరంలో వెలసియున్న శ్రీఅంకాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కంచికామకోటి పీఠాధిపతుల మఠం వేదపండితులు నిడిగుంట సతీష్‌శర్మ పర్యవేక్షణలో వేద పండితులు ఘనంగా మూలవిరాట్‌కు అభిషేకం, నవగ్రహ మండపారాధన, గణపతి రుద్ర శాంతి హోమాలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రతే ్యక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా గ్రామ సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు , పెనుమాదు లక్ష్మీనారాయణ, పెనుమాదు జగదీష్, పెర్చల్ల సురేష్ వ్యవహరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పొంగళ్ళు పొంగించి మొక్కులు చెల్లించారు. సాయంత్రం సాంస్కృతికకార్యక్రమా లను నిర్వహజంచారు. ఈకార్యక్రమంలో తిరుపతి జనసేననాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, చంద్ర రాజయ్యనాయుడు , గ్రామస్తులు , భక్తులు పాల్గొన్నారు.

## రాముల వారి కళ్యాణం కమనీయం



**వింజమూరు,మే5ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీపరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో శ్రీరామనవమి ఉత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం కళ్యాణమహోత్స వం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. సుగంధపరిమళ పుష్పాలతో వధూవరులను అలంకరించి కళ్యాణవేదికపై అధిష్టించారు. ఉభయదాతలు చల్లా వెంకటేశ్వర్లు-భాగ్యలక్ష్మి, చల్లా వెంకటకృష్ణ-శ్రీవిద్య, చల్లా శ్రీనివాసులు-శ్రీదేవి అందజేసిన పట్టువస్త్రాలను స్వామివారికి ఇచ్చారు. స్వామివారు, అమ్మవారి గోత్ర నామాలతో అర్చకులు శంకర్‌స్వామి వైభవంగా నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ చేయించి ముత్యాల తలంబ్రాలు పోయించారు. ఈకార్యక్రమంలో అశేషభక్తజనం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కలుగోళ శాంభవి ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు



**కావలి, మే 5 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత కలుగోళ శాంభవి ఆలయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ బాధ్యులు, పూజారులు ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మికి స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ బాధ్యులు తీర్థప్రసాదాలు అందజేసి గౌరవించారు.ఆమె వెంట మహిళలు పాల్గొన్నారు. లక్ష మల్లెలార్చనలో ఆమె పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఏపీఎంఎస్‌ఐడీసీ ఈఈగా ఉమాశంకర్



**నెల్లూరు మే 5, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా ఈఈగా ఉమాశంకర్ శుక్రవారం నెల్లూరు పెద్దాసుపత్రి ఆవరణలోని ఆయన కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.విజయభాస్కర్‌ను ప్రభుత్వం ఏలూరుకు బదిలీ చేసింది. అక్కడ పనిచేస్తున్న ఉమాశంకర్‌ను నెల్లూరుకు బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈఈ ఉమాశంకర్ మాట్లాడుతూ పెద్దాసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు బ్లాక్‌లను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి, కావలి ఏరియా ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఆక్సి జన్ ప్లాంట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు తీసు కుంటా మన్నారు. జిల్లాలోని పీహెచ్‌సీలతోపాటు అన్ని ఆసుపత్రులకు సకాలంలో మందులు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి సరఫరా చేస్తామన్నారు.

## కమనీయం భ్రమరాంబ సమేత హనుమత్ గిరీశ్వర కళ్యాణం



**జలదంకి,మే5,ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిదిలోని హనుమకొండపాళలో వేంచేసియున్న శ్రీభ్రమరాంబ సమేత హనుమత్ గిరీశ్వరస్వామివారి కళ్యాణం మహోత్స వం శుక్రవారం కమనీయంగ సాగింది. శివ,పార్వతుల ప్రతిమలను సుందరంగ అలంకరించి కళ్యాణవేదికపై వుంచి మేళ, తాళాలు,వేదమంత్రోశ్చరణలమద్య ఈతంతును సాంప్రదాయబద్ధంగ నిర్వహించారు.మాంగళ్యధారణ ఘట్టాన్ని కన్నులకు కట్టినట్లు పండితులు నిర్వహిస్తుంటే భక్తులు తనివితీరాచూసి తరించారు.అంతకుముందు ఉదయం బలిహరణ,గ్రామోత్స వం భక్తిశ్రద్దల నడుమ సాగింది.ప్రతి గడపలో కాయాకర్పూరం సమర్పించిన భక్తులు నీరు వారపోసి మొక్కుకున్నారు.రాత్రివేళ గజసేవ గ్రామోత్స వం కన్నులపండుగగ చేపట్టారు.ఈసందర్బంగ గ్రామంలో ఆద్యాత్మికశోభ సంతరించుకుంది.ఉభయకర్తలుగ క్రిష్టిపాటి లోకేష్,సుప్రజ,క్రిష్టిపాటి భాస్కర్‌రెడ్డి,ప్రభావతి,శ్రీకాంత్,గాయత్రి దంపతులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలో చెరగని ముద్ర వేసుకున్న కలికి యానాదిరెడ్డి



**కావలి, మే 5 ప్రభాతవార్త** మాజీ మంత్రి, రాజకీయ దురంధరుడు కలికి యానాదిరెడ్డి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి కొనియాడారు. కలికి వారసుడుగా పిలవబడుతున్న వైసిపి నేత కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు శుక్రవారం కావలిలో ఘనంగా జరిగాయి. కావలి పట్టణ జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో వున్న కలికి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో రోగులకు, పేదలకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. కావలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డిఎస్పీ వెంకట రమణలు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజకీయచాణిక్యుడు కలికి యానాదిరెడ్డి అని కొనియాడారు. ఆయన సహకార శాఖ, దేవాదాయ శాఖలకు మంత్రి గా పనిచేసి వన్నెతెచ్చారన్నారు. నీతి నిజాయితీలకు మారుపేరుగా ఆయన పనిచేశారన్నారు. ఆయన ప్రజల మధ్య లేక 17 సంవత్స రాలు కావస్తున్నా ప్రతి ఏట వర్ధంతులు నిర్వహించడం ప్రత్యేకతను సంతరిం చు కుందన్నారు. ఈ కార్యక్రమ బాధ్యతలు నిర్వహిస్తున్న కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పాలనలో కావలి నుంచి ఢిల్లీ దాకా పేరు తెచ్చుకున్న కలికి తురాయి యానాదిరెడ్డి అని ఆయన కొనియాడారు. యువ రాజకీయ నేతలు కలికి ఆదర్శంగా తీసుకొని పయనించాలన్నారు. కావలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణను ప్రముఖ బిల్డర్, కావలి ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యుడు కలికి శ్రీహరిరెడ్డి చేపట్టారు. ఈ వర్ధంతి వేడుకలలో వైసిపి నేతలు, కలికి అభిమానులు, పలు రంగాల్లోని ప్రముఖులు పాల్గొని కలికికి నివాళులర్పించారు.

## రాష్ట్రంలో సైకో పాలనకు చెరమగీతం పాడి సైకిల్ పాలనకు పట్టంకట్టాలి



**కావలి, మే 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ సైకో పాలనకు ప్రజలు చెరమగీతం పాడాలని, చంద్రబాబు సైకిల్ పాలనకు పట్టం కట్టాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నా యుడు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డు మద్దూరుపాడు అడవిరాజుపాళెంలో శుక్రవారం ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్దూరుపాడు హైవే వద్ద వున్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మాలేపాటి, టిడిపి నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అడవిరాజుపాళెంలోని ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ పాలన అరాచకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ప్రజలకు అండ తెలుగుదేశం పార్టీ అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా చేసిందేది లేదన్నారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా, దోపిడీ, మాఫియాల పాలన తప్ప అభివృద్ధి లేదన్నారు. దోచుకొని దాచుకోవడం తప్ప రోడ్లు వేసిన దాఖలాలు లేవని ఆయన దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏమి అభివృద్ధి చేశాడని ఆయన ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో గత తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్దే తప్ప వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. గత కరోనా సమయంలో క్వారంటైన్‌గా ఉపయోగించిన మద్దూరుపాడులోని టిడ్కో ఇళ్లకు వైసిపి రంగులు వేసి ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. చేతనైతే అర్హులైన లబ్దిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఈ ఇళ్ళను అప్పజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, యూనిట్ ఇన్‌చార్జ్ కొండా వెంకట్రావు, టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, పులిమెట్ల సుబ్రమణ్యం, రాధమ్మ, నలమోతు శ్రీనివాసులు, హరీష్, మహిళలు పాల్గొన్నారు. మాలేపాటి నుదుటున మహిళు కుంకుమ దిద్ది హారతులు పట్టి స్వాగతం పలికారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని పారెస్ట్ బీట్ ఆఫీసర్ సుధాకర్ మృతి



**సైదాపురం మే 5 ప్రభాతవార్త** మండలంలోని తుమ్మలతలుపూరు పారెస్ట్ బీట్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుధాకర్ అనే వ్యక్తి ఆర్టీసి బస్సు ఢీకన ్న సంఘటనలో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు సైదాపురం మండలం తుమ్మల తలుపూరు పారెస్టు భీట్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుధాకర్ తుమ్మల తలుపూరు మలుపు వద్ద బైకు వస్తుండగా గూడూరు నుండి పొదలకూరు వైపు వెళుతున్న ఆర్‌టిసి బస్సు ఢీకొనగా ఆయనకు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం పొదలకూరుకు తరలించగా మార్గమద్యంలోనే మృతి చెందాడు.సుధాకర్ స్వగ్రామం నెల్లూరు రూరల్ మండలం చెముడుగుంట అని పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు



**నెల్లూరు సిటీ,మే5,ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు, వైసీపీ రూరల్ నియోజకవర్గ ఇంచార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా) ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పడారుపల్లి వికలాంగుల కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానంలోప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలఅమలుతీరును ఆరా తీశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నాయా లేదా అనిలబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వికలాంగుల కాలనీలో స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక కార్పొరేటర్ దుద్దకుంట శ్రీనివాసులురెడ్డి పనితీరును అభినందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. విజయడైరీ చైర్మన్‌కొండ్రెడ్డి రంగారెడ్డి,స్థానిక వైసీపీ నేత పుల్లారెడ్డి,పలువురు కార్పొరుటర్లు వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమండపం ప్రారంభం



**కందుకూరు,మే5,ప్రభాతవార్త** కందుకూరు జనార్ధనస్వామి దేవాలయ పరిధిలోఉన్న కళ్యాణమండపాన్ని శుక్రవారం శాసనసభ్యుడు మానుగుంటమహీధర్‌రెడ్డి ప్రారంభించారు.శ్రీరామగిరిభ్రమరాంబ సుబ్బారావు సీనియర్ నా ్యయవాది కుటుంబసభ్యులు ఈ కళ్యాణవేదికను నిర్మించారు.శుక్రవారం ఎమ్మెల్యే ్య చేతుల మీదుగా విరాళం అందజేసిన ప్రతినిధుల సమక్షంలో కళ్యాణమండపాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారులు,నిర్మాణ దాతలు,పట్టణానికి పలువురు హాజరైయ్యారు.

## ఎంపీ ఆదాలను కలిసిన మున్సిపల్ కమిషనర్



**నెల్లూరు సిటీ,మే5,ప్రభాతవార్త** నెల్లూరు మున్సి పల్ కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నెల్లూరునగర పరిస్థితులపై చర్చించుకున్నారు.విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,డిసిసిబి మాజీచైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి,తదితరులు నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## 11వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్



**నెల్లూరు సిటీ,మే5,ప్రభాతవార్త** నెల్లూరు నగరం 11వ డివిజన్ చెరుకుతోట,తదితర ప్రాంతాలలో నగర శాసన సభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్‌గడపగడపకు మన ప్రభుత్వం 113వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించా రు.ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కోల్పోయిన వారిని గుర్తించి అర్హులైనవారందరికీ పథకాలుఅందించే విధంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రెస్‌మీట్లతో ప్రచారాలతో కాలక్షేపం చేయకుండా అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్పొరేటర్ గోతం అరుణ,వైసీ పీనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మే5,ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యల పరిష్కారానికి రూపొం దించిన స్పందన వేదికలో అందుకున్న ఫిర్యాదులు వికాస్ మర్మత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్థా నిక 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ స్పందన ఫిర్యాదులు శుక్రవారం పరిశీలించారు.నగరపాలక సంస్థ సూచించిన నిబంధనల మేరకు భవన నిర్మాణాల జరిగేలా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్‌ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు దశయ్య,ప్రవీణ్,సిబ్బంది,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.అనంతరంమరో స్పందన ఫిర్యాదు పరిష్కారానికి స్థానిక 42వ డివిజన్ కోటమిట్ట ప్రాంతంలో డ్రైన్ల సమస్యలను కమిషనర్ స్వయంగా చూశారు.స్థానిక డైను కాలువలు మరమ్మతు పనులను పూర్తిచేసి సమస్యలను పునరావృత్తం కాకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్,సురేష్,సాయికృష్ణ,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఎం సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్న బొమ్మిరెడ్డి



**ఆత్మకూరు,మే5ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ , మాజీ శాసనమండలి సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి శుక్రవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం రాజకీయాల్లో కీలకంగా ఉన్న బొమ్మిరెడ్డి హఠాత్తుగా వైసిపి తీర్థం పుచ్చుకోవడం ఆత్మకూరు నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. జిల్లాపరిషత్ చైర్మెన్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాజకీయ వ్యవహారాలకు భిన్నంగా తనదైన శైలిలో రాజకీయం నడిపారు. ప్రతి ఎన్నికల సమయంలో సాధారణ ఎన్నికలకు ముందు కీలకసమయాల్లో పార్టీలు మారుతూ వస్తున్నారు .ఈ నేపథ్యంలో బొమ్మిరెడ్డి వర్గీయుల్లో కూడా ఈయన వ్యవహారశైలిపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. శుక్రవారం సిఎం సమక్షంలో ఆయన చేరిన సమయంలో కూడా ఆయనకు అత్యంత ఆప్తులుగా ఉన్నవారు ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డికి అవినాభవ సంబంధాలున్న బట్టేపాడు ఎంపిటిసి సభ్యులు తూమాటి శశిధర్‌రెడ్డి, ఆత్మకూరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా ఉన్న కేతా విజయభాస్కర్‌రెడ్డి వంటివారు కూడా రాఘవేంద్రరెడ్డి వెంట వెళ్ళకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఏది ఏమైనా ఆత్మకూరు నియోజకవర్గంలో త్వరలోనే రాజకీయం రంగుమారేలా కన్పిస్తోంది. బొమ్మిరెడ్డికి వైసిపి లో చేరడానికి నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిలు తమవంతు పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అలాగే ఐపాక్‌ప్రతినిధి బృందం కూడా తమ పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి వైసిపిలో చేరిక కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఆత్మకూరు మున్సి పల్ వైస్‌చైర్మెన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి ,సిండికేట్ ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పట్టణ యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, అంద్రా రాజశేఖర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులు, రాఘవేంద్రరెడ్డి సోదరుడు డాక్టర్ రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు స్వర్గీయ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడి తనయుడు తారక్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.